నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం
02 ఆగస్టు
2024
పేజీలు 9
గుంటూరు
పల్నాడు



# 30 ఏళ్ల పోరాట ఫలితం
# ఎస్సీ వర్గీకరణ..!

- సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం..!
- గత ధర్మాసనం తీర్పు తోసివేత
- ఉపకులాలు ఒకే సమూహం కాదు
- కేసు ఒకటే, తీర్పులు ఆరు..
- నిర్ణయం మాత్రం ఏకాభిప్రాయం
- 6 : 1 నిష్పత్తిలో జడ్జీల నిర్ణయం



**గుంటూరు జిల్లా,**
**నేటిదినపత్రిక సూర్య బ్యూరో**

ఎస్సీల మూడు దశాబ్దాల పోరాటానికి తెరపడింది. చివరకు సుప్రీంకోర్టు తీర్పుతో సంబరాలు అంబరాన్నంటాయి. కాగా 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 మంది కాగా, మాలలు 55,70,244 మంది. అంటే మాదిగల జనాభా మాలలకన్నా దాదాపు 11.3 లక్షలు ఎక్కువన్నమాట. మొత్తం ఎస్సీ జనాభాలో ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకూ ఉండొచ్చనేది ఓ అంచనా. మిగతా 57 కులాల్లో పెద్ద సంఖ్య రెల్లి కులానిది. వీరు మూడు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎక్కువగా ఉంటారు. అయితే, ఈ కులాలన్నీ కూడా ఊరవతల వెలివాడల్లో నివసించినవి. అప్పటి సమాజంలో దారుణమైన అణచివేతను, అంటరానితనాన్ని, వివక్షను ఎదుర్కొన్నాయి. ఎస్సీల్లో కూడా ఎక్కువ, తక్కువలున్నాయి. ఉదాహరణకు, మాదిగల్ని మాలలు తక్కువగా చూస్తారు. కాగా.. ఎస్సీ జనాభాలో మాలల కన్న మాదిగలు అధికంగా ఉండడంతో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు.. విద్యా, ఉద్యోగ,

మిగతా 3లో..

## ఎమ్మార్పియస్ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన పిల్లి మాణిక్యరావు..



సమాన అవకాశాల కోసం సామాజిక బాధ్యతగా ఏర్పడిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం.ఆర్.పి.ఎస్) వ్యవస్థాపక బాధ్యులుగా ఉద్యమానికి ఊపిరి పోసిన వారిలో పిల్లి మాణిక్యరావు ఒకరని చెప్పక తప్పదు. కులం పేరు చెప్పుకునేందుకు సిగ్గుపడే రోజుల నుంచి సగర్వంగా పేరు చివర "మాదిగ"ని చేర్చుకునే స్థాయికి ఆ జాతిని ఆత్మస్థైర్యంతో తలెత్తుకునేలా చేసింది మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి. ఈ ఎం.ఆర్.పి.ఎస్ కు మందకృష్ణ మాదిగతో కలిసి వ్యవస్థాపక బాధ్యులుగా హక్కుల సాధన, ఉద్యమానికి ఊపిరి పోశారు పిల్లి మాణిక్యరావు. 1994 నుండి 2017 వరకు ఎమ్మార్పీఎస్‌లో

మిగతా 3లో..

## షెడ్యూల్ కులాల రిజర్వేషన్ వర్గీకరణ తీర్పును స్వాగతిస్తున్నాం.. మందపాటి



**గుంటూరు, మేజర్ న్యూస్:** ఎస్సి, ఎస్టీ, ఉప కులాల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తీర్పును అమల్లోకి తేవాలని గుంటూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందపాటి శేషగిరిరావు అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల

మిగతా 3లో..

మంత్రి మనోహర్ గారు ట్రాఫిక్ సమస్యను తీర్చండి సారూ ?

..8లో..

గుంటూరు జిల్లాలో కొనసాగుతున్న సెల్ ఫోన్ ట్రేసింగ్ ప్రక్రియ

..8లో..




## వాలంటీర్ల భవిష్యత్ కు తుది నిర్ణయం

### ఏపీ మంత్రివర్గం సమావేశం నేడే..

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** ఏపీ మంత్రివర్గం ఆగస్టు 2వ తేదీన సమావేశం కాబోతోంది. వెలగపూడి సచివాలయంలోని తొలి అంతస్తులో గల హాలులో ఈ భేటీ ఏర్పాటు కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీనికి అధ్యక్షత వహిస్తారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా కేబినెట్ మంత్రులు ఇందులో పాల్గొంటారు.

**ప్రతిపాదనలు..** ఈ సమావేశానికి సంబంధించిన పూర్తి వివరాలు, ఆమోదం పొందాల్సిన ప్రతిపాదనలను అన్ని శాఖలు, విభాగాధిపతులు.. గత నెల 31వ తేదీన సాయంత్రం 4 గంటలకల్లా సాధారణ పరిపాలన మంత్రిత్వ శాఖకు అందజేయాల్సి ఉంటుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

**సూపర్ 6..** మొన్నటి అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన సూపర్ 6 హామీల అమలు గురించి మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది.

మిగతా 3లో..

## మంగళగిరి మండల తహసీల్దార్‌గా షేక్ సుబాని



**మంగళగిరి మేజర్ న్యూస్:** మంగళగిరి మండలం నూతన తహసీల్దార్‌గా షేక్ మహబూబ్ సుభానిని నియమించారు. గతంలో ఆయన పెద నందిపాడు తహసీల్దార్‌గా పనిచేశారు. గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు.

## జొన్నలగడ్డలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బూర్ల



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామంలో ప్రతిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు గురువారం పింఛన్ల పంపిణీ చేసారు. అలాగే గ్రామ సమస్యలు తెలుసుకొని పనులు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్వో ఫణీంద్ర కుమార్, ఎంపీడీవో ఆదినారాయణరావు, టిడిపి జిల్లా నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, గుంటూరు రూరల్ మండలాధ్యక్షులు ఇమ్మడి లీల మల్లేశ్వర రావు, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి బురదగుంట వెంకటరావు, టిడిపి పార్టీ ప్రెసిడెంట్ నల్ల గొర్ల శివ గంగయ్య, తెలుగు యువత అధ్యక్షులు యాదల గణేష్, గ్రామ సర్పంచ్ మబ్బు శిరీష, గ్రామ ఉప సర్పంచ్ నామ శ్రీనివాసరావు, ఎంపీటీసీ గుండబొమ్మ భూలక్ష్మి, జనసేన పార్టీ గుంటూరు రూరల్ మండలం అధ్యక్షులు గంధం సురేష్ జనసేన పార్టీ ప్రెసిడెంట్ పానయ్య పాల్గొన్నారు.

## బైక్ నడిపేవారు హెల్మెట్ ధరించాలి: సీఐ

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** బైక్ నడిపే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని వట్టిచెరుకూరు సీఐ ఉదయబాబు సూచించారు. రహ దారి భద్రత, హెల్మెట్ వాడకంపై గురువారం ప్రత్తిపాడు రోడ్డు పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రధాన రహదారిపై ఐదవ మైలు వద్ద ఏర్పడిన పెద్ద గొయ్యిని గుర్తించి పూడ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి అప్పారావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## వర్గీకరణ పై సుప్రీం కోర్టుతీర్పు హర్షణీయం

**తుళ్లూరు మేజర్ న్యూస్.** ఎస్సి వర్గీకరణ సుప్రీంకోర్టు స్వాగతిస్తున్నామని తాడికొండ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య అన్నారు సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ రాష్ట్రములో అమలు చేయుటకు త్వరితగతిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందిఅన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇటు హర్షించదగ్గ విషయం అన్నారు. సుప్రీంకోర్టు వర్గీకరణ తీర్పును అనుసరించి ఏబిసిడి కేటగరైజేషన్ కేంద్ర ప్రభుత్వం అమలుపరచడానికి తర్వాత గతిన నిర్ణయం తీసుకోవడం కూడా జరుగుతుందని తెలియజేశారు.

## మంత్రి నాదెండ్ల ను కలిసిన టిడిపి సీనియర్ నాయకులు తెళ్ల సుబ్బారావు, ఖదీర్



**చిలకలూరిపేట మేజర్ న్యూస్:** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు తెళ్ళ సుబ్బారావు, తెలుగు యువత నాయకులు అబ్దుల్ ఖదీర్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై ఆయనతో చర్చించారు.

# బ్రెస్ట్ ఫీడింగ్ తో మహిళలలో రొమ్ము గర్భాశయ క్యాన్సర్లు తగ్గించవచ్చు... డాక్టర్ అనూష



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్** మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సిలో ఒకటి నుంచి ఏడో తేదీ వరకు జరిగే తల్లిపాల వారోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలుత హెల్త్ సెంటర్ లోని మీటింగ్ హాల్లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష గర్భవతులు, బాలింతలకు తల్లిపాల విశిష్టత పై అవగాహన కల్పించారు. సమావేశంలో తల్లిపాల వారోత్సవాల పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం తల్లిపాల విశిష్టతను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడుతూ శిశువుకి తల్లిపాలు ఇవ్వటం వల్ల శిశువుకే కాకుండా తల్లికి కూడా ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల మహిళలకు రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు వచ్చే అవకాశాలు తగ్గుతాయన్నారు. గర్భవతి డెలివరీ అయిన మొదటి గంటలో ఇచ్చే శ్రేష్టమైన ముర్రుపాలు వలన శిశువులో నిరోధక శక్తి, జ్ఞాపకశక్తి పెరుగుతుందని, తప్పకుండా శిశువుకి ముర్రుపాలు ఇవ్వాలన్నారు. ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. బ్రెస్ట్ ఫీడింగ్ వల్ల తమ శరీర ఆకృతి చెడిపోతుందని, యవ్వనాన్ని కోల్పోతున్నామని అపోహలు చాలామందిలో ఉన్నాయని అవి ఏమాత్రం నిజం కాదన్నారు. బ్రెస్ట్ ఫీడింగ్ చేసేటప్పుడు చక్కటి సపోర్ట్ ఇచ్చే లోదుస్తులు వేసుకోవడం ద్వారా శరీరాకృతిని కాపాడుకోవచ్చన్నారు. బ్రెస్ట్ ఫీడింగ్ వలన బరువు కూడా తగ్గుతారన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా ఐరన్, కాల్షియం, అన్ని రకాల విటమిన్స్ ఉన్న కిట్లను ఇస్తుందని గర్భవతులు, బాలింతలు అంగన్వాడీలో నమోదు చేసుకొని వాటిని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ సీఎఫ్ఎం డిపార్ట్మెంట్ వైద్యులు డాక్టర్ కావ్య, డాక్టర్ అంకిత్, ఐసీడీఎస్ సూపర్వైజర్ రత్న కుమారి, హెల్త్ సూపర్వైజర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ల వర్గీకరణ రిజర్వేషన్ కు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం....తెలుగుదేశం పార్టీ నాయకులు చిల్కా విజయ్



**పొన్నూరు మేజర్ న్యూస్:** ఎస్సీల వర్గీకరణ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు తోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకుడు చిల్కా విజయ్ పేర్కొన్నారు.ఎస్సీ రిజర్వేషన్లకు అనుకూలంగా భారత సర్వోన్నత న్యాయస్థాన మైన సుప్రీంకోర్టు నేడు తీర్పు ఇవ్వడాన్ని వ్యక్తం చేశారు. మాదిగ దండోరా ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు ఆయన జోహార్లు తెలియజేశారు మాదిగ దండోరా ఉద్యమానికి ప్రారంభం నుండి నేటి వరకు నాయకత్వం వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కృష్ణ మాదిగ కు ఆయన అభినందనలు తెలిపారు.మాదిగ దండోరా ఉద్యమంలో మొదటి రోజు నుండి ఈరోజు వరకు కష్టపడ ప్రతి ఒక్క నాయకునికి, కార్యకర్తలకు, మాదిగ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన శు భాకాంక్షలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ సుధీర్ఘ ఉద్యమ నిర్మాణంలోనూ, ప్రతి ఉద్యమ ప్రస్థానంలోనూ ఉన్నందుకు ఈ రోజు వెలబడిన తీర్పు ,విజయాన్ని చూసి తనకు సంతోషంగా, గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఎస్సి వర్గీకరణ తీర్పు దళితుల ఐక్యతను పెంచే విధంగా ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క దళిత నాయకునిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈరోజు వెలువడిన తీర్పు ఎమ్మార్పీఎస్ విజయంగా ఆయన వివరించారు. దళితుల రిజర్వేషన్ల ద్వారా మాదిగలకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇది ఎమ్మార్పీఎస్ దళితుల ఐక్యతతోనే సాధ్యమైందని ఆయన తెలిపారు.

## వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం కత్తెర దంపతులు వెల్లడి



**గుంటూరు మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెరహెని క్రిస్టిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ లు గురువారం తెలిపారు ఎస్సీ లలోని అన్ని కులాలకు ఈ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ద్వారా వర్గీకరణను సాధించుకోవడం అభినందనీయమని తెలిపారు వర్గీకరణకు సాధనకు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అదేవిధంగా వర్గీకరణకు మొదటి నుండి మద్దతు తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు న్యాయమైన పోరాటాన్ని గుర్తించి తీర్పుగా వెల్లడించిన న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు వర్గీకరణ సాధనలో అమరులైన వారికి ఈ వర్గీకరణను అంకితమిస్తున్నట్లు చెప్పారు దీనివలన ఎస్సీలలోని అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు సుదీర్ఘ పోరాటంలో పాల్గొన్న నాయకులకు సహకరించిన వారికి కత్తెర దంపతులు అభినందనలు తెలియజేశారు

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ



**తెనాలి టౌన్ న్యూస్:** పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ కానుక కార్యక్రమాల్లో, సచివాలయ ఉద్యోగులు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. స్థానిక 23వ వార్డులో వార్డ్ ఇన్చార్జి ,స్నేహశీలి, ఎవరికి ఏ అవసరం ఉన్నా అందుబాటులో ఉండే, సీనియర్ జనసేన నాయకుడు ,చెట్టుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా, సామాజిక పెన్షన్లను వృద్ధులకు 4000 రూపాయలు ,దివ్యాంగులకు 6000 రూపాయలు , పూర్తి అంగవైకల్యానికి గురైన వారికి 15 వేల రూపాయలు, అలాగే తలసేమియా వ్యాధి, ఇంకా ఇతర వ్యాధిగ్రస్తులకు ,పదివేల రూపాయలు పెన్షన్లను ఆయా ప్రజలకు అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అలాగే 24వ వార్డు జనసేన పార్టీ ఇన్చార్జ్ లక్ష్మణ్ మాట్లాడుతూ ,ఈ పెన్షన్ కార్యక్రమాన్ని ఉదయం 12 గంటలకల్లా, 85% పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీ ప్రసన్న పాల్గొన్నారు.

## ఉచిత సేవలో వృద్ధాశ్రమం.

**తెనాలి మేజర్ న్యూస్:** నిరాశ్రయ వృద్ధులకు ,అనాధలకు, కుటుంబ సభ్యుల ఆలనా పాలనకు, నోచుకోని వృద్ధులకు ,కుల మతాలకు అతీతంగా, 90 సంవత్సరాలుగా నిరాటంకంగా సేవలు అందిస్తున్న, పట్టణంలోని చెంచుపేటలో గల శ్రీ శబరి వృద్ధాలయం అని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎవరైనా వృద్ధులు నిరాదరణకు గురైన వారికి తమ వృద్ధాశ్రమంలో ఉచితంగా సేవలు అందిస్తున్నామని అలాంటివారు ఎవరైనా ఉన్నా మా ఆశ్రమంలో వసతి కల్పిస్తామని తెలిపారు. అలాగే వృద్ధులను చూసుకోవడానికి నలుగురు కీర టాకర్స్ ను నియమించామని వారికి రోజుకు రెండు పూటలా అల్పాహారంతో పాటుగా రెండు పూటలా ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నామని ,మీకు తెలిసిన ఎవరైనా నిరాశ్రయ వృద్ధులు ,అనాధలు ,కుటుంబ సభ్యుల ఆలనా పాలన కరువైన వారిని, మా వృద్ధాశ్రమంలో చేర్పించవచ్చని తెలిపారు. మా అడ్రస్‌బీ శ్రీ శబరి వృద్ధాలయమ, D.N0:10-1-45, తిలక్ రోడ్డు, రైతు బజార్ ప్రక్కన, చెంచుపేట ,తెనాలి. ఫోన్:08644 229388

## గుంతలమయంగా ఫిరంగిపురం , కొండవీడు రోడ్డు



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** ఫిరంగిపురం నుండి కొండవీడు గ్రామం వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు అధ్వానంగా మారింది. గత ఐదు సంవత్సరాలుగా రోడ్డు మరమ్మతులకు నోచుకోకపోవడంతో వాహనదారులు నరకయాతన అనుభవించారు . కొండవీడు కోట చారిత్రక, పర్యాటక ప్రదేశం కావడం పర్యాటకుల తో వాహన రద్దీ పెరిగింది రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. సింగిల్ రోడ్డు వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా సంబంధిత అధికారులు , పాలకులు పట్టించుకోవడం లేదు. రాత్రి సమయంలో రోడ్డు మార్గం గుండా వెళ్లాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళాల్సిన పరిస్థితి దాపురించిందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## ఎన్టీఆర్ భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించిన గూడూరు.



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలో గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్యభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు ప్రారంభించారు. దుగ్గిరాల మండలంలో 9329 మంది పెన్షన్ దారులకు గాను మూడు కోట్ల 88 లక్షల 91 వేల రూపాయలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అధికారి కె.పద్మావతి.వ ల్లూరు నరసింహారావు, చిరంజీవి ,కాకా బాబు ,బి. హర్ష సాధిక్ ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లయోలాలో ముగిసిన బాస్కెట్ బాల్ పోటీలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు నల్లపాడు లయోలా పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న తెలుగు రాష్ట్రాల ఐసిఎస్ఈ, ఐ ఎస్ సి బాస్కెట్ బాల్ పోటీలు గురువారం ఘనంగా ముగిసాయి. ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా హైదరాబాద్ సెంట్రల్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్ కమిషనర్, ఆంధ్ర రీజియన్ బాస్కెట్ బాల్ టెక్నికల్ కమిటీ చైర్మన్ జి సురేష్ బాబు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటమితో పని లేకుండా ప్రతి ఒక్కరూ పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఒకవైపు వర్షం కురుస్తున్నా... పోటీలను విజయవంతంగా నిర్వహించినందుకు లయోలా యాజమాన్యాన్ని అభినందించారు. మరొక అతిథి ఆంధ్ర బాస్కెట్ బాల్ అసోసియేషన్ ట్రెజరర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి రేవతి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని కోరారు. ప్రిన్సిపాల్ ఫాదర్ సురేష్ బాబు మాట్లాడుతూ... క్రీడా పోటీల్లో మొత్తం 42 జట్లు పాల్గొన్నాయని చెప్పారు. అనంతరం అతిథులు విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అండర్ 14 విభాగంలో ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ ప్రథమ స్థానాన్ని, సెయింట్ జోసెఫ్ స్కూల్ ద్వితీయ స్థానాన్ని, షేర్ వుడ్ పబ్లిక్ స్కూల్ తృతీయ స్థానాన్ని పొందాయి. అండర్ 17 విభాగంలో ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగంపేట ప్రథమ స్థానాన్ని, ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్, హైదరాబాద్ ద్వితీయ స్థానాన్ని, ఎస్ ఎ ఎస్ ఆర్ గర్ల్స్ స్కూల్ తృతీయ స్థానాన్ని సాధించాయి. అండర్ 19 విభాగంలో ఫీచర్ కిడ్స్ స్కూల్ ప్రథమ స్థానాన్ని, ది హైదరాబాదు పబ్లిక్ స్కూల్, బేగంపేట ద్వితీయ స్థానాన్ని, జాన్సన్ గ్రామర్ స్కూల్, మల్లాపూర్ తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. అతిథులను పాఠశాల సుపీరియర్, కరస్పాండెంట్ ఫాదర్ పి.ఆంటోనీ ఎస్ జె, ప్రిన్సిపాల్ ఫాదర్ సురేష్ కుమార్ ఎస్ జె, ఫాదర్ నరేష్ అభినందించారు.

## ఉపాధి, సంక్షేమ కార్యక్రమాలకే, స్ఫూర్తినిచ్చే, సాంబశివరావు జన్మదిన వేడుకలు

**తెనాలి మేజర్ న్యూస్:** పేదవారికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, ఉపాధి కల్పించే దిశగా ,పుట్టిన గడ్డమీద మమకారంతో, ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న మా పెద్దాయన, NTR ఫౌండే (కెన్యా)వ్యవస్థాపకులు: పమిడిముక్కల వెంకట సాంబశివరావు, అని ఆయన మిత్రబృందం ,మరియు తెనాలి ,రేపల్లె నియోజకవర్గ, తెలుగుదేశం నాయకులు ఒక ప్రకటనలో తెలియజేశారు. గురువారం సాంబశివరావు జన్మదినం సందర్భంగా ఆయన మిత్రుడు కెన్యా దేశపు నివాసి కొత్తపల్లి కృష్ణమోహన్ చే స్థానిక జేఎంజే సర్వీస్ సొసైటీ వారిచే స్వధార్ హోమ్ లో పండ్లు పంపిణీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మిత్రులు మాట్లాడుతూ, పమిడిముక్కల వెంకట సాంబశివరావు రేపల్లె నియోజకవర్గం లోని సజ్జ వారి పాలెంలో జన్మించి, ఇక్కడే విద్యాభ్యాసం చేసి దివంగత, ఎలవర్తి నాయుడమ్మ సూచనతో లెదర్ టెక్నాలజీలో పట్టభద్రుడు అయ్యి, ఉద్యోగ నిమిత్తం కెన్యా దేశానికి వచ్చి లెదర్ బిజినెస్ నందు ఆఫ్రికా ఖండంలో పలు దేశాలలో వ్యాపార విస్తరణ చేసి, స్వదేశం లోను అనేక సేవా కార్యక్రమాలు చేసి భారత ప్రభుత్వం చేత ప్రవాస భారతీయ దివాస్ , అవార్డును మరియు కెన్యా రాష్ట్రపతిచే EGH (ఆర్డర్ ఆఫ్ గోల్డెన్ హార్ట్) వంటి పురస్కారాలు అందుకున్నారు. అంతేకాకుండా పుట్టిన గడ్డమీద మమకారంతో ఈ ప్రాంతంలో ఎందరో పేద విద్యార్థులను, చదివించి వారికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నారని, అలాగే లెదర్ టెక్నాలజీకి సంబంధించి పలు కంపెనీలు స్థాపించి ఎందరికో ఉపాధి కల్పించారు అన్నారు. ఈ కార్యక్రమంలో పమిడిముక్కల వెంకట సాంబశివరావు మిత్రులైన, ఈదర వెంకట పూర్ణచంద్, ఈదర శ్రీనివాసరావు, వీరవల్లి మురళి, కనగాల నాగభూషణం, కాకుమాను ఉపేంద్ర, గుమ్మడి ప్రసాద్, సుభాని, పలువురు




# 30 ఏళ్ల పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ..

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాల్లో వీరికి అన్యాయం జరుగుతుందని అప్పట్లో కొందరు మేధావులు తెలుసుకున్నారు. మాదిగల జనాభా అధికంగా ఉన్నప్పటికీ విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాల్లో మాత్రం వెనకబడి ఉన్నారని అభిప్రాయపడ్డారు. 70 శాతం ఉన్న మాదిగ, మాదిగ ఉపకులాలు 10 శాతం రిజర్వేషన్ ప్రయోజనాలు పొందుతుంటే, 30 శాతం ఉన్న మాలలకు 90 శాతం అందుతున్నాయని వారి అభిప్రాయం.

**1994లో ఉద్యమం..** అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పట్లో చాలా ఉద్యమాలు పుట్టుకొచ్చాయి. అందులో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ప్రధానమైనది. మంద కృష్ణ మాదిగ దీనిని స్థాపించారు. ఈ ఉద్యమాన్ని ఆయన 1994లో మొదలు పెట్టి మాదిగల హక్కుల కోసం పోరాటానికి నాంది పలికారు. పాదయాత్ర చేస్తూ విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాల్లో మాదిగలకు దక్కాల్సిన వాటా దక్కాల్సిందేనంటూ మాదిగలను చైతన్య పరిచారు. ఈ నేపథ్యంలోనే ఎస్సీ కులాలను ఎ, బి, సి, డి గ్రూపులుగా విభజించి ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం 15 శాతం ఉన్న రిజర్వేషన్ కోటాను పెంచాలనే డిమాండ్ చేశారు. బీసీల్లో ఉన్న ఏబీసీడీ వర్గీకరణ మాదిరిగానే ఎస్సీ కులాలను కూడా ఎ,బి,సి,డి గ్రూపులుగా వర్గీకరించి అన్ని రకాలుగా నష్టపోతున్న మాదిగలకు న్యాయం చేయాలని మంద కృష్ణ మాదిగ కోరారు. ఆయన ఈ ఒక్క ఉద్యమంతోనే సరిపెట్టలేదు. 1972 నుంచి మొదలుకుని మారిన ప్రతీ ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి మాదిగ జాతి నష్టపోతున్న తీరును స్పష్టంగా అర్థమయ్యేలా వివరించి ఎస్సీ వర్గీకరణ చేయాలని కోరారు. కానీ, ఏ ముఖ్యమంత్రి కూడా ఈ అంశంపై ముందడుగు వేయడానికి ప్రయత్నాలు చేసింది లేదు. 2000-2004 వరకు అప్పటి చంద్రబాబు సర్కార్ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ ను అమలు చేసింది. అయితే మాలమహానాడు వర్గీకరణను వ్యతిరేకించింది.. హైకోర్టులో న్యాయపోరాటం చేసింది. హైకోర్టు వర్గీకరణకు వ్యతిరేకంగా తీర్పునిచ్చింది. దాంతో 2004 లో అనాటి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టులో ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారణ అనంతరం వర్గీకరణను వ్యతిరేకించింది. వివక్ష, వెనుక బడిన వాళ్లందరిని ఒకే కేటగిరిలో ఉంచాలని ఆదేశాలిస్తూ.. హైకోర్టును తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. అప్పటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ కోసం పోరాటాలు ప్రజా ఉద్యమాలుగానూ, రాజకీయ ఉద్యమాలుగానూ జరుగుతూనే ఉన్నాయి. ఎస్సీ ఎస్టీ వర్గీకరణపై నేడు సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. వర్గీకరణ తప్పనిసరి అని, ఆ అంశంపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అనివార్యమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తిలో తుది తీర్పును వెల్లడించింది. దీంతో ఏళ్ల నిరీక్షణకు గురువారం తెరపడింది.

## వాలంటీర్ల భవిష్యత్ కు తుది నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండునెలలు అవుతోంది.

**అమలు అదొక్కటే..** ఇప్పటివరకు ఈ సూపర్ 6 అమలు చేసిన హామీ ఒక్కటే ఒక్కటి. అది- సామాజిక భద్రత కింద పింఛన్ల పెంపు మొత్తం. గతంలో 3,000 రూపాయలు ఉన్న ఆ పింఛన్ మొత్తాన్ని 4,000 రూపాయలకు పెంచింది చంద్రబాబు- పవన్ కల్యాణ్ సర్కార్. గత నెల 1వ తేదీన దీన్ని అమలు చేసింది. ఈనెల కొనసాగించింది.

**నో గ్యారంటీ..** ఇక మిగిలిన హామీలు గానీ, చేసిన సంతకాలకు గానీ ఇప్పటివరకు ఎలాంటి గ్యారంటీ లేకుండాపోయింది. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇప్పటివరకు విడుదల కాలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడానికి ఉద్దేశించిన మహాశక్తి పథకం అమలు ఊసే లేదు.

**వాలంటీర్లపై..** అదే సమయంలో రోజురోజుకూ వాలంటీర్ల అంశం జటిలమౌతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రతి నెలా 10,000 రూపాయల వేతనాన్ని ఇవ్వడం, ఎన్నికల సమయంలో రాజీనామా చేసిన వారిని మళ్లీ విధుల్లోకి తీసుకోవా లనే డిమాండ్ ఊపందుకుంటోంది. ఈ అంశంపైనా కేబినెట్ చర్చించనుంది.

**ఆ ఊసే లేదు..** మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ మాటే ఎత్తట్లేదు. ఉచిత ఇసుక అంటూ ప్రకటించినప్పటికీ.. టన్నుకు 1,400 రూపాయల మొత్తాన్ని వసూలు చేస్తోంది ప్రభుత్వం. ఆయా అంశాలన్నింటిపైనా మంత్రివర్గంలో సమీక్షించే అవకాశం ఉంది. ఓటాన్ అకౌంట్ ఆర్డినెన్స్‌పై మంత్రివర్గం ఆమోదం తెలుపుతుందని తెలుస్తోంది. సుమారు లక్ష 90 వేల చిల్లర ఉద్యోగాలు వాలంటరీ కి ఇచ్చామని చెప్పుకోగా అందులో సుమారు లక్షల 50 వేల మంది రాజీనామా చేయగా మిగిలిన వారు కేవలం 44,000 మంది మాత్రమే ఉండగా వారికి మాత్రమే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల లో భాగంగా వాలంటీర్లను మరలా తీసుకుంటామని చెప్పిన హామీపై నేడు చర్చ జరిగే అవకాశం ఉండటంతో ప్రతి ఒక్కరూ ఆ దిశగా ఎదురుచూస్తున్నారు.

## నూతన తాసిల్దార్ గా గోపాలకృష్ణ




**తెనాలి టౌన్ న్యూస్** తెనాలి మండల తాసిల్దార్ గా కెవి గోపాలకృష్ణ, బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, డిప్యూటీ తాసిల్దార్, పలువురు వీఆర్వోలు, ఆర్ ఐ, వీఆర్ఏలు, ఇంకా ఇతర కార్యాలయ సిబ్బంది, తహసిల్దార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించిన డొక్కా



**గుంటూరు,మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ను వెలువరించింది అని మంత్రి డొక్కా ఆనందం వ్యక్తం చేశారు.వర్గీకరణ కోసం సుప్రీం న్యాయవ్యవస్థ మెజారిటీతో తీర్పు చెప్పటం గొప్ప విషయం అని గత 30 సంవత్సరాలు నుండి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేశారనిమందా క్రిష్ణ మాదిగ వర్గీకరణ పై ప్రధాన పాత్ర పోషించారని ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణకు వైసీపీ మద్దత్తు ఇవ్వలేదు అనిచంద్రబాబు నాయుడు వర్గీకరణ కు అనుకూలంగా ఉన్నారుఅనితెలియజేశారు. వర్గీకరణ కు మద్దత్తు ఇచ్చిన అన్ని రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు అని ఇది ఏ ఒక్కరి గెలుపు కాదు మరియు ఇది సామాజిక వర్గ గెలుపు అని ఎబీసీడీ వర్గీకరణ పై కృషిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు ఆయన తెలియజేశారు.ఈ వర్గీకరణ ను ఎటువంటి అడ్డంకులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి.వైసీపీ సామాజిక న్యాయం కు వ్యతిరేకం, అందుకే వారికి ఈ విజయంలో భాగం లేదు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 3న బాలచంద్ర ఆర్ట్స్ అకాడమీ నూతన సంస్థ ఆవిర్భావ వేడుకలు

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్యకళావేదికపై ప్రముఖ రంగస్థల నటుడు మంచా బాలచంద్రరావు పేరున బాలచంద్ర ఆర్ట్స్ అకాడమీ నూతన సంస్థ ఆవిర్భావ వేడుకలు ఈ నెల మూడున జరుగుతాయని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు మంచా అష్టదళ పద్మావతి దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జరిగే సభలో ప్రముఖ రంగస్థల నటులు దర్శకుడు ఎం. వి. ఎల్ నరసింహారావు రంగస్థల నటుడు రచయిత దర్శకుడు కావూరి సత్యనారాయణ , నాట్యాచార్య డాక్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యం, రంగస్థల నటి అమ్మన విజయలక్ష్మి లను బాలచంద్రరావు పురస్కారంతో సత్కరించను న్నట్లు తెలిపారు. సభానంతరం సాయి మంజీరా కూచిపూడి ఆర్ట్ అకాడమీ విద్యార్థులచే నృత్య ప్రదర్శన ఉంటుందన్నారు.

## షెడ్యూల్ కులాల రిజర్వేషన్ వర్గీకరణ తీర్పును స్వాగతిస్తున్నాం.. మందపాటి

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధే ధ్యేయంగా ఎస్సీ కార్పొరేషన్‌ను మాలకార్పొరేషన్ గా, మాదిగ కార్పొరేషన్‌గా, రెల్లకార్పొరేషన్‌గా చేసి అందరికి సమాన అవకాశాలు కల్పించారని గుర్తుచేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్ష లను దేశ అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనం తమ తీర్పు ద్వారా వెలువరించడం సంతోషమని పేర్కొన్నారు. పైగా షెడ్యూల్ కులాల వర్గీకరణ బాధ్యతలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వడం మంచి పరిణామమని తెలిపారు. షెడ్యూల్ కులాల రిజర్వేషన్ లో వర్గీకరణ ఉండాలని ఏడుగురు సుప్రీంకోర్టు జడ్జిలతో కూడిన దర్మాసనం ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని మందపాటి వెల్లడించారు.

## ఎమ్మార్పియస్ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన పిల్లి మాణిక్యరావు..

(మొదటిపేజీ తరువాయి)

కీలక భూమిక పోషించారు పిల్లి. వ్యవస్థాపక సభ్యుడిగా, జాతీయ అధ్యక్షుడిగా, అన్ని ప్రధాన సభలకు అధ్యక్షుడిగా ఉద్యమానికి గొంతుకగా అండగా నిలిచారు పిల్లి మాణిక్యరావు. నిన్న ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చిందని మాణిక్యరావు అన్నారు. ఉపవర్గీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ తీర్పు ఇవ్వడం శుభపరిణామమని పిల్లి పేర్కొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్



**కారంపూడి, మేజర్ న్యూస్ :** కారంపూడి తహసీల్దార్ గా బి.వి.ఆర్. సి హెచ్ ప్రసాద్ ను నియమిస్తూ పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేసారు. ఈ మేరకు తహసీల్దార్ ప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యాలయ సిబ్బంది, మండల వి.ఆర్.ఓ లు, డిప్యూటీ తహసీల్దార్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు, విద్యార్థుల సర్టిఫికెట్ల సమస్యల పట్ల ప్రత్యేక చొరవ చూపాలని ఈ సందర్భంగా వి.ఆర్.ఓ లను అయన ఆదేశించారు. ఇది ఇలా ఉండగా బి.వి.ఆర్. సిహెచ్ ప్రసాద్ గతంలో మాచవరం తహసీల్దార్ గా పనిచేస్తూ ఎన్నికల విధులలో భాగంగా తిరుపతి జిల్లాకు బదిలీ అయ్యారు. ఎన్నికలు ముగిసిన అనంతరం తిరిగి పల్నాడు జిల్లాకు కేటాయించడంతో జిల్లా కలెక్టర్ ఆయనను కారంపూడి తహసీల్దార్‌గా నియమించారు.

## కారంపూడిలో జోరుగా పింఛన్ల పంపిణీ



**మేజర్ న్యూస్, కారంపూడి :** సామాజిక పెన్షన్ల పంపిణీ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆగస్ట్ 1 వ తేదీ గురువారం 99% పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం, కూటమి పార్టీల నాయకులు తెల్లవారు జామున పెన్షన్ దారుల ఇళ్ళ బాట పట్టారు. కారంపూడిలోని తోటబజారు ఏరియాలో కొందరు దివ్యంగుల పెన్షన్లను వారి గృహానికి వెళ్లి స్వయంగా అందించారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులు వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల టిడిపి నాయకులు పలిశెట్టి రాఘవ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అన్న మాట నిలబెట్టుకుందని, ప్రతి నెలా మొదటి రోజే పింఛన్లు పంపిణీ చేయాలన్న లక్ష్యాన్ని ఖచ్చితంగా చేసి చూపిస్తామని ఆయన అన్నారు.ఎవరైనా ఈ సందర్భంగా అందుబాటులో లేనివారికి 2 వ తేదీన పంపిణీ చేస్తామని ఆయన వెల్లడించారు. పింఛన్ దారులు అందరూ అందుబాటులో ఉండి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.ప్రభుత్వం నిర్ధేశించిన ఈ లక్ష్యం నెరవేరుతుండడం తో పింఛన్ దారుల కళ్ళలో వెలుగులు కనపడుతున్నాయని రాఘవ ఆనందం వ్యక్తం చేశారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల విజయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలిశెట్టి రాఘవ, పలిశెట్టి శ్రీను, జక్కా వీరయ్య,తోట నరసింహారావు, పంపుల బ్రహ్మయ్య,చలవాది కొండ, అంగన్ వాడీ కార్యకర్త అచ్చుమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 97% పెన్షన్లు పంపిణీ.. ఎంపీడీవో



**మాచవరం, మేజర్ న్యూస్ :** ఆగస్టు 1వ తారీఖున పెన్షన్ల పంపిణీ కార్యక్రమము లో 97% పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో బి సురేష్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కరోజులో 99% పెన్షన్ పంపిణీ పూర్తి చేయాలని లక్ష్యంతో మండలంలోని వివిధ శాఖల అధికారులతో , సచివాలయ సిబ్బందితో పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి పెన్షన్ల పంపిణీ చేసేందుకు సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ, ఓటమి నాయకులతో, ప్రజాప్రతినిధులతో పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో సురేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 15 సచివాలయం లోని 7425 మంది పెన్షన్ .100కు 97శాతం మొదటిరోజు పెన్షన్లు .రెండవ తారీకున ఎవరైనా ఆసుపత్రికి వెళ్లిన వేలిముద్రలు పడకపోయిన వారికి మాత్రమే రెండవ తారీకున ఇస్తామన్నారు. ఆకు రాజు పల్లి 356, చెన్నై పాలెం 492, గంగిరెడ్డిపాలెం 5 14, కొత్త గణేష్ పాడు 3 64, మాచవరం వన్ 436, మాచవరం టు 4 82, మలవోలు 5 71, మొర్జంపాడు వన్ 5 28, మొర్జంపాడు టు 507, పిల్లుట్ల వన్ 518, పిన్నెల్లి వన్7 29, పిన్నెల్లి టు 500, శ్రీ రుక్మిపురం 488, తురకపాలెం 325, వేమవరం 615, మొత్తం 7425 మందికి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఎండిఓ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచులు, టిడిపి మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, మాజీ మండల కన్వీనర్లు ఎడ్లపల్లి రామారావు, కొల్లి కృష్ణమూర్తి, ఏ రాశి వెంకట్రావు, యమని రామారావు, ఎల్ శివ పార్వతి సాంబశివరావు, పి నరసింహారావు, బి అంజయ్య, కొలగాని శివ, బడుగుల శ్రీను, కత్తి సరోజినీ, ఎం. శ్రీనివాసరావు, కే. శవిరిబాబు, పంచాయతీ కార్యదర్శులు, జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేనను బలోపేతం చేస్తా - సేవా కార్యక్రమాలు కొనసాగిస్తా

### - బొర్రా వెంకట అప్పారావు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల తర్వాత జనసేన పార్టీకి ప్రజల్లో మరింత ఆదరణ పెరిగిందని, రానున్న రోజుల్లో నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, భవిష్యత్తులో అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు అన్నారు. బుధవారం అప్పారావు పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా అభిమానులు వేడుకలు నిర్వహించారు. మొదటిగా కోళ్ళూరు ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి, రెడ్డిగూడెం గ్రామంలో అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేశారు. అనంతరం సత్తెనపల్లి పట్టణంలోని మొల్లమాంబ వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్ నిర్వహించి వృద్ధులకు అన్నదానం చేశారు. ధూళిపాళ్ల జనసేన పార్టీ కార్యాలయంలో జన సైనికులు, వీర మహిళలు, అభిమానుల మధ్య భారీ కేక్ ను కటింగ్ చేశారు.

**శుభాకాంక్షలు తెలిపిన కన్నా నాగరాజు:**

నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు అప్పారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి, కేక్ కటింగ్ చేపించారు. బొర్రా మాట్లాడుతూ తన జన్మదినానికి నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన నాయకులకు, జన సైనికులకు, వీర మహిళలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు తర్వాత ఇంత పెద్ద ఎత్తున అభిమానుల మధ్య ఇలాంటి వేడుకలు చేసుకోవడం ఆనందాన్ని కలిగించిందన్నారు.మన జనసేన పార్టీని బలంగా ముందుకి నడిపించాలని, నియోజకవర్గంలో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు, మెగా అభిమానులు, కూటమి నాయకులు భారీగా పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పట్ల వైసీపీకి చిత్తశుద్ధి లేదు : ఎమ్మెల్యే జూలకంటి



**మాచర్ల, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పట్ల వైసిపికి చిత్తశుద్ధి లేదని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం మాచర్ల పట్టణంలోని 26 వార్డు సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం నెహ్రూ నగర్లోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించకుండా ప్రజాస్వామ్యం హత్యకు గురైంది అంటూ స్పీకర్ పోడియం వద్ద హడావుడి చేసి వెళ్ళటం వారి చేతకానితనానికి నిదర్శనం అన్నారు. అసెంబ్లీలో వారి హయాంలో జరిగిన అవినీతి అక్రమాలకు అధికారపక్షం అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పలేక పలాయనం చిత్తగించారని అన్నారు. 11 మందిని గెలిపించినా ఆరుగురిని గెలిపించినా రాజకీయ పార్టీకి బాధ్యత ఉంటుందని ప్రతిపక్ష హెూదా ఇస్తేనే బాధ్యత కాదని ఆయన అన్నారు. 36 మంది చనిపోయారంటూ దేశ రాజధాని ఢిల్లీలో నానా యాగి చేసిన మాజీ ముఖ్యమంత్రి తమ హయాంలో జరిగిన విధ్వంసకాండకు ఏనాడైనా తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు వచ్చాడా అని ప్రశ్నించారు. వరదలు వచ్చినా ఎవరైనా చనిపోయినా తన చిక్కటి చిరునవ్వుతోనే అభివాదం చేయటం పైశాచిక ఆనందమా అంటూ ప్రజల చర్చించుకుంటున్నారని అన్నారు. శవాల మీద రాజకీయం చేయటం వైసీపీకి అలవాటని అన్నారు.తునిలో రైలు దహనం, వివేకానంద రెడ్డి హత్య, కోడి కత్తి, కోస్తా ఆంధ్రాలో అల్లర్లు ఇవన్నీ వైసిపి రాజకీయ వికృత క్రీడలో భాగాలని అన్నారు. నియోజకవర్గాల వారీగా కొన్ని సోషల్ మీడియాలను క్రియేట్ చేసుకుని ప్రభుత్వంపై విష ప్రచారాలు నిర్వహించి అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తు న్నారని అందుకు నియోజకవర్గాలుగా పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నారని ప్రజల పట్ల ఏమాత్రం అభిమానం ఉన్నా అభివృద్ధికి ఆ డబ్బులు ఖర్చు చేయాలన్నారు. విధ్వంసాలు సృష్టించాలని చూస్తే తాటతీస్తామని తీవ్ర హెచ్చరికలు చేశారు.ప్రజల సూపర్ సిక్స్ పథకాల అమలకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అంటే అరాచకం కాదు అభివృద్ధి అని కొత్త సిరాతో కొత్త చరిత్రను ఎన్డీఏ ప్రభుత్వం లికిస్తుందని ఆయన అన్నారు. వినుకొండలో ఇద్దరు రౌడీ షీటర్లు పరస్పరం దాడులు చేసుకుని ఒకరు చనిపోతే వారిని పరామర్శించడానికి వెళ్ళటం ప్రజాస్వామ్య వ్యవస్థలో దేని ద్వారా అయితే ప్రజలు ఎన్నుకుంటారో ఆ వ్యవస్థలను అపహాస్యం చేసిన వ్యక్తిని పరామర్శిం చేందుకు 25 లక్షలు ఖర్చు చేసిన ఈ రెండు సంఘటనలతో జగన్మోహన్ రెడ్డికి ప్రజాస్వా మ్యం పట్ల ఏమాత్రం విలువ ఉందో అర్థమవు తుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఎస్సీ వర్గీకరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆద్యుడు అని అన్నారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే పత్రికా విలేకరులు ఏర్పాటుచేసిన పుస్తకాలు బ్యాగులు పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో కొమెర దుర్గారావు, మదార్ సాహెబ్, కుర్రి శివారెడ్డి, మున్నా రాంబాబు, మదిగపు పెద్ద వెంకటరామిరెడ్డి, ఎనుముల కేశవరెడ్డి, యాగంటి మల్లికార్జునరావు,గరిణే శ్రీనివాసరావు, మాగులూరి రాంబాబు, పఠాన్ జాన్ ఖాన్, శ్రీరామ్ మూర్తి, గాజుల గణేష్, మాచర్ల డానియల్,ముక్కంటి, వేల్పుల దాసు,షేక్ జానీ, రసూల, గుత్తికొండ సత్యనారాయణ రెడ్డి, శాంతి, శివపార్వతి, మధుబాబు, వలి పార్టీ నాయకుల తదిరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి విశేష ఆదరణ



- ట్రెండ్ సెట్ చేస్తున్న పవన్ కళ్యాణ్
- జనసేన వైపే జనం చూపు
- జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిత్తశుద్ధితో ప్రజల కోసం పనిచేసే నాయకుడికి ప్రజలు వెన్నంటి ఉంటారన్న నిజాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారని, ఇందుకు జనసేన పార్టీపై ప్రజలకు పెరుగుతున్న ఆదరాభిమానాలకు రికార్డులో స్థాయిలో నమోదౌతున్న సభ్యత్వాలే నిదర్శనమని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ప్రభుత్వంలో కీలక భూమిక పోషిస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్న పవన్ కళ్యాణ్ కు విశేష జనాదరణ లభిస్తుందని, ఈ విషయం 10లక్షలకు పైగా నమోదౌతున్న సభ్యత్వాలే రుజువు చేస్తున్నాయని వెల్లడించారు.

**ట్రెండ్ సెట్ చేస్తున్న పవన్ కళ్యాణ్..**

కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కళ్యాణ్ ట్రెండ్ ఫాలో అవ్వడం కాదు ట్రెండ్ సెట్ చేస్తున్నారని, తన మార్కు పాలనతో ప్రజల్లో విశేష ఆదరాభిమానాలు పొందుతున్నారని బాలాజి తెలిపారు. ప్రజలను సైతం పాలనలో భాగస్వామ్యుల్ని చేస్తున్నారని, వారి సలహాలు, సూచనలు స్వీకరిస్తూ నూతన అధ్యాయానికి తెరతీశారని వెల్లడించారు. ఎవరైనా సరే పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణ, అటవీ శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ, పౌరసరఫరాల శాఖ, టూరిజం, సినిమాటోగ్రఫీలకు సంబంధించి సలహాలు సూచనలు ఇవ్వాలంటే క్యూఆర్ కోడ్ ద్వారా గూగుల్ ఫామ్ ను ఫిల్ చేసేలా ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

**జనసేన వైపే జనం చూపు**

డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మాటే తమ బాటగా జనసేన పార్టీ కార్యకర్తలు, వీరమహిళలు సంయమనంతో అడుగులు వేస్తున్నారని చెప్పారు. పార్టీ నేతల పిలుపు మేరకు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 10వేల సభ్యాత్వాల నమోదు లక్ష్యంగా కృషి చేస్తున్నారని వెల్లడించారు. పార్టీలో సభ్య త్వం ఉన్న ప్రతి కార్యకర్తకు ప్రమాద బీమా అందిస్తున్న ఏకైన పార్టీ జనసేన అన్నారు. ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్యంతోనే ముం దుకు సాగుతూ, పార్టీ బలోపేతంకు జనసైనికులు, వీరమహిళలు స్వయం ప్రతిపత్తితో ఆదర్శ సమాజానికి అడుగులు వేద్దామన్నారు. గతంలో ఆరు లక్షల 47 వేల సభ్యత్వాలు నమోదు కాగా ఈసారి ఇప్పటికే 10 లక్షలకు పైగా సభ్యత్వాలు నమోదయ్యాయని వెల్లడించారు. .ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో సభ్యత్వ నమోదు గడువును పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని ఉద్ఘాటించారు.






# అన్నా క్యాంటీన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఆగస్ట్ 15 నుంచి అన్నా క్యాంటీన్ల ప్రారంభం కానున్న నేపథ్యంలో సత్తెనపల్లి పట్టణం తాలూకా సెంటర్‌లో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ సందర్శించారు. క్యాంటీన్‌కు వచ్చే పేదలకు ఎటు వంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇప్పటివరకు చేసిన పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో సోదరుడు మన్నెం శివ నాగ మల్లేశ్వరరావు 500 రోజులకు పైగా అన్నా క్యాంటీన్ నిర్వహించి పేదలకు అండగా నిలిచిన సందర్భాన్ని గుర్తుచేసుకొని అభినందించారు.

**ఇంటి ఇంటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ:**

రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో అలాగే పట్టణంలోని పదో వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజానీకంతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో పట్టణమంతా వేగంగా అభివృద్ధి చేస్తామని చిన్నచిన్న సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యెల్లినేటి రామస్వామి, స్థానిక కౌన్సిలర్లు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వినుకొండ తహసీల్దార్‌గా సురేష్



**వినుకొండ మేజర్ న్యూస్:**-మండల తహసీల్దార్ గా ఎస్ సురేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన శావల్యాపురం మండలంలో జూనియర్ అసిస్టెంట్,ఆర్ ఐగా, రెంటచింతల, సత్తెనపల్లి మండలాల్లో తహసీల్దార్‌గా విధులు నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా వినుకొండ తహసీల్దార్‌గా ఈరోజు బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ ను కార్యాలయ సిబ్బంది,పట్టణ డీలర్ల సంఘం మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువ,పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో డీలర్లు మాలపాటి సుబ్బారావు, సింగంశెట్టి వెంకట్ నారాయణ, గెంపు రాందాస్, అడపాల గోవిందు,షేక్ బుజ్జి,అక్కయ్య,సౌదాగర్ జానీ,సంగమేశ్వర రావు,త్రిపురారావు,జంపని శీను,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై పల్లెల్లో మిన్నంటుతున్న హర్షాతిరేకాలు

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** మందకృష్ణుడి వ్యూహం ఫలించింది. 30 ఏళ్ల కల సహకారం అయింది. మాదిగల, ఉపకులాల మూడు దశాబ్దాల పోరాటానికి తెరపడింది. చివరకు సుప్రీంకోర్టు తీర్పుతో సంబరాలు అంబరాన్నంటాయి.. 1972 నుంచి మొదలుకుని మారిన ప్రతీ ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని మందకృష్ణ మాదిగ.. అర్థమయ్యేలా వివరించారు. దీనికోసం తాజాగా ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతు తెలిపారు. చివరకు మందకృష్ణ పోరాటానికి ప్రధాని కరిగిపోయారు. మాదిగలకు సపోర్ట్ చేస్తున్నట్లు మోడీ ప్రకటించారు. గతేడాది హైదరాబాద్ లో నిర్వహించిన 'మాదిగ విశ్వరూప మహాసభ' సభకు ప్రధాని హాజరై వారికి మద్దతు తెలియజేశారు. చివరకు కోర్టు తీర్పు వర్గీకరణను సమర్థించింది. మందకృష్ణ మాదిగ విజయం సాధించడంతో సంబరాలు జరుపుకుంటున్నారు. .

**1994లో ప్రారంభమైన ఉద్యమం..**

అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పట్లో చాలా ఉద్యమాలు పుట్టుకొచ్చాయి. అందులో ఒక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార ఉద్యమాల్లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్ ఆర్ పి ఎస్) ప్రధానమైనది. మంద కృష్ణ మాదిగ దీనిని స్థాపించారు. ఈ ఉద్యమాన్ని ఆయన 1994లో ఈదుమూడిలో మొదలు పెట్టి మాదిగల హక్కుల కోసం పోరాటానికి నాంది పలికారు. పాదయాత్ర చేస్తూ.. విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాల్లో మాదిగలకు దక్కాల్సిన వాటా దక్కాల్సిందేనంటూ మాదిగలను చైతన్య పరిచారు. ఈ నేపథ్యంలోనే ఎస్సీ కులాలను ఏ బి సి డి గ్రూపులుగా విభజించి ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం 15 శాతం ఉన్న రిజర్వేషన్ కోటాను పెంచాలనే డిమాండ్ చేశారు. బీసీల్లో ఉన్న ఏబీసీడీ వర్గీకరణ మాదిరిగానే ఎస్సీ కులాలను



కూడా గ్రూపులుగా వర్గీకరించి అన్ని రకాలుగా నష్టపోతున్న మాదిగలకు న్యాయం చేయాలని మంద కృష్ణ మాదిగా కోరారు. ఆయన ఈ ఒక్క ఉద్యమంతోనే సరిపెట్టలేదు. 1972 నుంచి మొదలుకుని మారిన ప్రతీ ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి మాదిగ జాతి నష్టపోతున్న తీరును స్పష్టంగా అర్థమయ్యేలా వివరించి ఎస్సీ వర్గీకరణ చేయాలని కోరారు. కానీ, ఏ ముఖ్యమంత్రి కూడా ఈ అంశంపై ముందడుగు వేయడానికి ప్రయత్నాలు చేసింది లేదు. వర్గీకరణతో పాటు అనేక సామాజిక అంశాల పట్ల ఎమ్మార్పీఎస్ స్పందించింది . మందకృష్ణ మాదిగ పుణ్యంతోనే ఆరోగ్యశ్రీ ,వికలాంగులకు పింఛన్లు వంటివి పెరిగాయి.

**చంద్రబాబు అమలు చేసిన వర్గీకరణ.**

2000-2004 వరకు అప్పటి చంద్రబాబు సర్కార్ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ ను అమలు చేసింది. అయితే మాలమహానాడు వర్గీకరణను వ్యతిరేకించింది.. హైకోర్టులో న్యాయపోరాటం చేసింది. హైకోర్టు వర్గీకరణకు వ్యతిరేకంగా తీర్పునిచ్చింది. దాంతో 2004 లో అనాటి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టులో ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారణ అనంతరం వర్గీకరణను వ్యతిరేకించింది. వివక్ష, వెనుక బడిన వాళ్లందరిని ఒకే కేటగిరిలో ఉంచాలని ఆదేశాలిస్తూ.. హైకోర్టును తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. అప్పటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ కోసం పోరాటాలు ప్రజా ఉద్యమాలుగానూ, రాజకీయ ఉద్యమాలుగానూ జరుగుతూనే ఉన్నాయి. ఎస్సీ ఎస్టీ వర్గీకరణపై నేడు సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. వర్గీకరణ తప్పనిసరి అని, ఆ అంశంపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అనివార్యమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తిలో తుది తీర్పును వెల్లడించింది. ఏళ్ల నిరీక్షణకు తెరపడింది.

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హర్షం.**

ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు ఇచ్చింది. విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సుప్రీం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హర్షం వ్యక్తం చేశారు. 20 ఏళ్ల పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. ఏనాటికైనా ధర్మమే గెలుస్తుందని 2004 నవంబర్ 5న చెప్పానన్నారు. అధర్మమే తాత్కాలికమైనా.. చివరకు ధర్మమే గెలుస్తుందని ఆనాడే చెప్పా అని మందకృష్ణ మాదిగ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రతి పల్లెలోను మాదిగ సామాజిక వర్గం, ఉప కులాలు పండుగ చేసుకుంటున్నాయి. మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకాలు చేస్తున్నారు .కేకులు కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేసుకుంటున్నారు.

## విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలి



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు రోజువారి మెనూ ప్రకారం పరిశుభ్రమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ అన్నారు.మండల పరిధిలోని75 తాళ్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో గురువారం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోషకాలతో, రుచులతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని డొక్కా సీతమ్మ పేరుతో గురువారం ప్రారంభించటం శుభ పరిణామమని అన్నారు.మధ్యాహ్నం భోజన కమిటీ నిర్వాహకులకు సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గల్లా బాబురావు,ఎస్సీ సెల్ నాయకులు జంగాల ప్రసాదు,సాగర్, శ్రీనివాస రెడ్డి, జి.కోటిరెడ్డి,భావ్యం రామయ్య, గంటా నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు ఏ. శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా బత్తినేని శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యా నిర్వాహక కార్యదర్శి బత్తినేని శ్రీనివాసరావుకి ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో రిటైర్డ్ అయిన పూర్ణచంద్ర రావు . కాపు సంఘం నాయకులు తోట బ్రహ్మ స్వాములు శాలువాతో సత్కరించి, ఆయన 30 సంవత్సరాల రాజకీయ జీవితాన్ని కొనియాడారు. శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు భవిష్యత్తులో మంచి పదవి ఇచ్చిముందుకు నడిపిస్తారని ఆశిస్తూ ఉన్నామని తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**శావల్యాపురం, మేజర్ న్యూస్ :** మండలం లోని కనమర్లపూడి గ్రామ సమీపాన పెద్ద కంచర్ల వెళ్లే కాలవ దగ్గరలో బైక్ డివైడర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. మృతుడు గంటవారిపాలెం గ్రామానికి చెందిన తెల్ల మేకలకోటయ్య (39) గా గుర్తించారు. పని నిమిత్తం బైక్ పై వినుకొండకు వస్తుండగా మార్గం మధ్యలో కనుమలపూడి బ్రిడ్జి దగ్గర బైక్ అదుపుతప్పి డివైడర్‌కి గుద్దుకోవడంతో కోటయ్య మృతి చెందాడు.బొల్లాపల్లి మండలం గుట్లపల్లి గ్రామం నుంచి మృతుడు గతంలో బతుకుదెరువు కోసం గంటవారిపాలెం వచ్చి నివాసం ఉంటున్నాడు. మృతునికి భార్య పిల్లలు గలరు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కార్మికుల సంక్షేమ ఫలాలకు బీఓసి కార్డు తప్పనిసరి : గాజుల చెన్నయ్య

**మాచర్ల మేజర్ న్యూస్ :** కార్మిక సంక్షేమ బోర్డు రాయితీలు పొందాలంటే ప్రతి కార్మికునికి బిఓసి కార్డులు తప్పనిసరి అని పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గాజుల చెన్నయ్య అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో గురువారం ఆయన కార్మికులతో సమీక్ష నిర్వహించారు. చెన్నయ్య మాట్లాడుతూ కార్మికులందరూ యూనియన్ సభ్యత్వంతో పాటు బీవోసి కార్డులను పొంది ఉండాలన్నారు. కార్డులున్నవారు తప్పనిసరి రెన్యువల్ చేపించుకోవాలన్నారు. అలాగే యూనియన్‌లో సభ్యత్వం ఉన్న కార్మికులకు యూనియన్ అందించే ప్రత్యేక రాయితీలు వర్తిస్తాయన్నారు. కార్మికులంతా ఐక్యంగా సంఘ బలోపేతానికి కృషి చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులంతా ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యల పరిష్కారం సులువు తరమవుతుందన్నారు. కార్యక్రమంలో బిల్డింగ్స్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్ ఎం డి భాషా, విష్ణు మలకల అప్పారావు, యూనియన్ కార్యవర్గ సభ్యులు షేక్ మౌలాలి, వెంకటస్వామి, బత్తుల కోటేశ్వరరావు, రామదాసు, సుధాకర్, అంజి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, పెద్ద శ్రీను, దుర్గారావు, జబ్బార్ మేస్త్రి, రాజారావు, పుల్లారావు, రంజాన్, దాశి శ్రీను, రాజు, మల్లేష్, విజయ్, అంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ కాలేజీకి సిమెంట్ బెంచ్ లు వితరణ..




**తెనాలి మేజర్ న్యూస్:** రోటరీ క్లబ్ సభ్యుల సహకారంతో తెనాలి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. పిడిజి అన్నే రత్న ప్రభాకర్ చే ప్రారంభించడం జరిగిందని, రోటరీ క్లబ్ సభ్యులు ఒక ప్రకటనలో తెలియపరిచారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎడ్ల లింగయ్య కాలనీ, నాజర్ పేట, గోశాల, లతో పాటుగా, నందివెలుగు తేలప్రోలు ,లలో కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. మొత్తం లక్ష రూపాయల ఖర్చుతో ఈ బెంచీలు ఏర్పాటు చేయటం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు ఈదర శ్రీనివాసరావు, కార్యదర్శి దేవయజనం మురళీకృష్ణ, ఐపిపి పావులూరి రాంబాబు, ఐపిఎస్ వల్లూరి వెంకటేశ్వరరావు, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ డైరెక్టర్స్, గుత్తా వెంకటరత్నం, క్లబ్ బోర్డ్ డైరెక్టర్ గుమ్మడి ప్రసాద్, ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపాల్ మోహన్, ఇన్స్ట్రక్టర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్గీకరణ పై సుప్రీం కోర్టుతీర్పు హర్షణీయం




**మేడికొండూరు మేజర్ న్యూస్:** ఎస్సి వర్గీకరణ సుప్రీంకోర్టు స్వాగతిస్తున్నామని పేరేచర్ల గ్రామ సర్పంచ్ దేవరకొండ రాజ్ కుమార్ అన్నారు పేరేచర్ల గ్రామ యస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు సుప్రీంకోర్టు తీర్పును అనుస రించి ఎస్సీ వర్గీకరణ రాష్ట్రములో అమలు చేయుటకు త్వరితగతిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందిఅన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇటు హర్షించదగ్గ విషయం అన్నారు. సుప్రీంకోర్టు వర్గీకరణ తీర్పును అనుసరించి ఏబిసిడి కేటగరైజేషన్ కేంద్ర ప్రభుత్వం అమలుపరచడానికి తర్వాత గతిన నిర్ణయం తీసుకోవడం కూడా జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీయస్ నాయకులు స్థానిక నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న పౌరాణిక నాటకాలు

**గుంటూరు(సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాం గణం అన్నమయ్య కళావేదికపై గురు వారం సమతా నాటక గురుకుల వ్యవ స్థాపక కార్యదర్శి, ప్రముఖ హార్మోనిస్టు, వరయూరి రామానుజ సూరి 14వ వర్ధంతి సందర్భంగా పల్నాటి యుద్ధంలోని నాగమ్మ పూజ సీను- మాంచాల సీను, సత్యహరిశ్చంద్ర నాటకాలను ప్రదర్శించి ప్రేక్షకుల నాకట్టుకున్నారు తౌలుత ఆలయ కమిటీ అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సత్యహరిశ్చంద్ర నాటకంలో హరిశ్చంద్రని గా అమ్మిశెట్టి రంగారావు, హేమంత్ కుమార్, నక్షత్ర కు నిగా జి. వెంకటేశ్వర్లు, చంద్రమతిగా రత్నజ, వీరభాహుడుని గా జి.గురునాధం, కాలకౌశికు ని గా బాబూరావు, శిష్యుని గా శివయ్య, నాగమ్మ పూజ సీను- మాంచాల సీనులో బాలచంద్రని గా యం. కుమార్‌బాబు, మాంచాలగా లహరి తమ తమ పాత్రలలో ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమాలను అమ్మిశెట్టి రంగారావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగాదేవాలయ పాలకమండలి వారు కళాకారులను సత్కరించారు.

# మంత్రి మనోహర్ గారు ట్రాఫిక్ సమస్యను తీర్చండి సారూ ?

- ట్రాఫిక్ శరలో తెనాలి ఆంధ్ర పారిస్
- రహదారులకు అడ్డంగా అడ్డగోలు వ్యాపారాలు, అడుగు అడుగున పాదాచారులకు ప్రమాదాలు



**తెనాలి క్రైమ్ మేజర్ న్యూస్:** ఆంధ్ర పారిస్ గా పేరు ప్రఖ్యాతలు గాంచిన తెనాలి పట్టణంలో తీవ్ర ట్రాఫిక్ సమస్య అధిక మించటంతో ప్రజలు పలు ప్రమాదాలకు గురి అవుతున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.డెల్టా ప్రాంత ప్రజలంతా తెనాలి పట్టణానికి వివిధ ప్రాంతాల నుండి ప్రతి రోజు వందలాది సంఖ్యలో విచ్చేస్తూ ఉంటారు. ఈ క్రమంలో ఆటోలు, టూ వీలర్స్ తో పాటు , సమయాన్ని పాటించకుండా లారీలు కూడా పట్టణంలోకి ప్రవేశించటంతో ట్రాఫిక్ సమస్య అధికమిస్తూందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూన్నారు.నేటికీ ట్రాఫిక్ సమస్యపై ఒక నిబద్ధత లేదని అందువల్ల ట్రాఫిక్ సమస్యను,ఇటు పోలిసులు అటు మున్సిపాలిటీ అధికారులు ట్రాఫిక్ నియంత్రణపై సమగ్రమైన దృష్టి పెట్టకపోవడం వల్ల మాకు ఎవరు ఎదురులేరనట్టూ రోడ్ల మీదే వ్యాపారాలు కొనసాగిస్తూన్నారని, వ్యాపారుల వల్ల,వాహన రాకపోకల వల్ల తీవ్ర ట్రాఫిక్ అంతరాయం కలగటంతో, పాదాచారులకు రక్షణ లేకుండా పోతుందని, జరుగుతున్న ప్రమాదాలపై దృష్టి పెట్టి అడగోలుగా రోడ్ల మీద కొనసాగిస్తూన్న వ్యాపారులను, వాహన రాకపోకలను క్రమబద్ధీకరించి ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని,తెనాలి పట్టణ ప్రాంత ప్రజలు జిల్లా ఎస్.పీ.కి విజ్ఞప్తి చేస్తున్నారు.

## జిడుగు సెక్రటరీ పై ఎమ్మెల్యే ఆగ్రహం

- పద్ధతి మార్చుకోవాలంటూ హెచ్చరిక
- వైసిపి ఏజెంట్ల పనిచేయద్దని మండిపాటు
- సెక్రటరీని మార్చాలంటూ ఎమ్మెల్యే కి గ్రామ ప్రజల వినతి



**అమరావతి, మేజర్ న్యూస్ :** అమరావతి మండలం దిడుగు గ్రామంలోని పంచాయితీ సెక్రటరీ ఈఎస్ సీతారామిరెడ్డి పై పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా దిడుగు గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు సెక్రటరీ పై ఫిర్యాదు చేశారు. బాధ్యత గల వృత్తిలో ఉండి వైసిపి ఏజెంట్ లాగా వ్యవహరిస్తున్నాడని, కొంతమంది టిడిపి కి సంబంధించిన కార్యకర్తలు, నాయకులపై అమర్యాదగా మాట్లాడుతున్నాడని ఎమ్మెల్యే కు చెప్పారు. రెవెన్యూ సర్టిఫికెట్ల జారీలో కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని చెప్పుకొచ్చారు. పొలాలకు వెళ్లే డొంక రోడ్డు పై గ్రామంలోని చెత్తను సేకరించి డంపింగ్ యార్డు తలపించేలా రోడ్లపై చెత్తను వేస్తున్నాడని అదేమని అడిగితే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని గ్రామస్తులు ఎమ్మెల్యే కు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే గతంలోనే సెక్రటరీ పై ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, పద్ధతి మార్చుకోవాలని లేదంటే వేటు తప్పదని హెచ్చరించారు. ఇప్పుడున్నది కూటమి ప్రభుత్వమని వైసీపీకి వత్తాసు పలికితే కుదరదన్నాడు. ఇలాంటి సమస్యలు మున్ముందు రాకుండా చూసుకోవాలన్నాడు. ఉద్యోగం సక్రమంగా చేసి ప్రజలకు న్యాయం చేయాలని లేదంటే సెలవులపై వెళ్లాలని ఎమ్మెల్యే సెక్రటరికి సూచించారు.

# గుంటూరు జిల్లాలో కొనసాగుతున్న సెల్ ఫోన్ ట్రేసింగ్ ప్రక్రియ

### 300 ఫోన్ లు అందించిన ఎస్పీ

**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లాలో బాధితులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ట్రేసింగ్ ప్రక్రియ సాగుతోంది. గురువారం సుమారు రూ.45 లక్షల విలువ చేసే 300 మొబైల్ ఫోన్ లను రికవరీ చేసి సెల్ ఫోన్ పోగొట్టుకున్న వారికి గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అందజేయటం జరిగింది. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు రూ.3,11,40,000/- (మూడు కోట్ల పదకొండు లక్షల నలభై వేలు) రూపాయల విలువ చేసే 2076 వివిధ బ్రాండెడ్ కంపెనీల మొబైల్ ఫోన్లను రికవరీ చేసి సెల్ఫోన్ బాధితులకు అందించినట్లు ఎస్పీ తెలిపారు. మొబైల్ పోయిన వెంటనే "సి. ఇ. ఐ.ఆర్ సిటిజన్ పోర్టల్" నందు ఫిర్యాదు చేస్తే సెల్ ఫోన్ లో ఉన్న సమాచారం దుర్వినియోగం కాకుండా సెల్ ఫోన్ బ్లాక్ అవుతుంది. అలాగే పోగొట్టుకున్న ఫోన్ ను త్వరితగతిన రికవరీ చేయడం జరుగుతుంది మరియు ప్రజలు తమ విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.




సెల్ ఫోన్ తీసుకున్నవారు గుంటూరు జిల్లా ఎస్పీ మరియు నోడల్ అధికారిగా వున్న అడ్మిన్ అడిషనల్ ఎస్పి రమణమూర్తి కి, సోషల్ మీడియా సైబర్ సెల్ ఇంచార్జ్ మౌలా షరీఫ్ సిఐకి, ఐటీ కోర్ టీం సభ్యులకు మరియు రికవరీ టీం సభ్యులకు ధన్యవాదాలు తెలియపరిచినారు.

# ఐఈఈఈ సదస్సు నిర్వహణతో ఆర్ విఆర్ జెసి కి గుర్తింపు




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు చౌడవరం ఆర్ వి ఆర్ అండ్ జె సి ఇంజనీరింగ్ కళాశాల ఐఈఈఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహణతో విశ్వవ్యాప్తంగా ఇంజనీరింగ్ కళాశాల కీర్తి మరింత పెరిగింది. ప్రపంచంలోని అగ్రదేశాల సాంకేతిక నిపుణులు, శాస్త్రవేత్తల ద్వారా విశ్వ సాంకేతిక విజ్ఞానాన్ని పరిచయం చేస్తూ నిర్వహించిన "ఐ ఈ ఈ ఈ అంతర్జాతీయ సదస్సు-2024" కార్యక్రమానికి తమ కళాశాల సారధ్యం నిర్వహించడం అద్భుత అవకాశమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్య క్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్ కె. మద్దినేని హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల సారధ్యంలో ఐఈఈఈ, ఐఈఎస్, స్టూడెంట్ అండ్ యంగ్ ప్రొఫెషనల్స్ అంతర్జాతీయ సదస్సు - 2024 మూడు రోజుల పాటు హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. అమెరికా లోని ఐఈఈఈ, ఐఈఎస్ ప్రధాన కార్యాలయం నుండి ప్రెసిడెంట్ ప్రొఫెసర్.మిలోస్ మానిక్ మరియు వైస్ ప్రెసిడెంట్ డా. ఆంటోనియో ల్యూక్యూ ముఖ్య అతిధులుగా మరియూ వీరితో పాటుగా వివిధ దేశాల నుండి 92 మంది ప్రతినిధులతో కూడిన బృందం పాల్గొన్నారని, ఈ సదస్సులో "గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీస్: అవకాశాలు, సవాళ్లు మరియు పరిష్కారాలు" అనే ప్రధాన అంశంపై, స్మార్ట్ గ్రిడ్, ఇండస్ట్రీ 4.0, ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ , సైబర్సెక్యూరిటీ, రోబోటిక్స్ మరియు ఇతర అత్యాధునిక సాంకేతికతలపై నిపుణులు తమ సందేశాలను అందించారని కార్యక్రమ నిర్వహణ కమిటీ చైర్ పర్సన్ డా. పి. త్రిపుర పేర్కొన్నారు. అంతర్జాతీయ సదస్సు అగ్రదేశాల ప్రతినిధుల మన్ననలచే విజయవంతంగా జరుపుకున్న సందర్భంగా ది గురువారం నాడు కళాశాల సిబ్బంది కార్యక్రమ కార్యనిర్వాహణ కమిటి సభ్యులను అభినందించారు. 2030 నాటికి భారతదేశంలో భారీ హరిత శక్తి పరివర్తనే లక్ష్యంగా ప్రధాన అంశంపై ఈ వేదికలో నిర్వహించడం ఆనందదాయకమని తమ కళాశాల యొక్క ఉత్తమ నివేదికను పరిగణలోకి తీసుకొని ఈకార్యక్రమ నిర్వహణ బాధ్యతలు అప్పగించడం ఆనందదాయకమని దీనితో కళాశాల కీర్తి ప్రపంచ స్థాయికి మరింత చేరుకుందని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ శ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. గతంలో తమ కళాశాల ఐ ఈ ఈ ఈ చాప్టర్ ద్వారా నిర్వహించిన వివిధ కార్యక్రమాలకు, సభ్యుల ప్రతిభా నైపుణ్యాలకు అంతర్జాతీయ స్థాయిలో ప్రధాన కార్యాలయం (అమెరికా) నుండి అనేక అవార్డులను, నగదును పొందడం జరిగిందని వాటినన్నింటిని పరిగణలోకి తీసుకొని తమ కళాశాల లోకల్ చాప్టర్ కు అప్పజెప్పిన, ఈ సదస్సు నిర్వహణ బాధ్యతలు విజయవంతంగా నిర్వహించుకోవడం ఆనందదాయకమని కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కార్యక్రమ నిర్వహణ కమిటీ చైర్ పర్సన్ డా. పి.త్రిపుర, ఐ ఈ ఎస్ స్టూడెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అమ్మ పాలు బిడ్డకు రక్ష.. తల్లికి శ్రీరామరక్ష..

## ఈ నెల 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు



**గుంటూరు వైద్యం, మేజర్ న్యూస్ :** బిడ్డ పుట్టగానే తొలి ఆహార పానీయం తల్లిపాలే ఇది ప్రకృతి వరం. దీనికి మరేదీ సాటి రాదు. కొన్ని అపోహలు వలన కొందరు తల్లులు వారి బిడ్డలను శ్రేష్ఠమైన పాలకు దూరం చేస్తున్నారు. తల్లి పాలు ఇవ్వటం వల్ల తల్లి బిడ్డలు శారీకంగా మానసికంగా చాలా దగ్గరవుతారన్న విషయం మర్చిపోతున్నారు కొందరు తల్లులు.. సమాజంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కలిగించడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం పాలిచ్చే తల్లుల్లో ఎదురయ్యే సమస్యలు గురుంచి నేటిదినపత్రిక సూర్య తో ప్రముఖ డాక్టర్ విజ్ఞత నూతలపాటి..

**ఇవి ప్రధానంగా మూడు రకాలు..** చనుమొనలు సరిగ్గా లేకపోవడం. లోపలికి పూడుకు పోయినట్లున్నా, బాగా కురచగా, బాగా లావుగా ఉన్నా చనుమొనలు బిడ్డ అందుకోవటం చాలా కష్టమవుతుంది. తల్లికి పాల ఉత్పత్తి సరిగ్గా ఉన్నా బిడ్డ రొమ్ము పట్టడంలేదని, సునాయాసంగా ప్రత్యామ్నాయ మార్గం (పాల సీసా) ఎన్నుకుంటారు. ఇక్కడ కావలసిందల్లా ఓపిక. కొన్ని సులభమైన టెక్నిక్ అలాంటి చనుమొనల్ని బిడ్డ పట్టడానికి అనువుగా సరిచేయవచ్చు. గైనకాలజిస్ట్, ప్రసూతి నర్స్ కాన్పుకు ముందే ఇలాంటి సమస్యల్ని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రసవం తరువాత పరిష్కారం నేర్పాలి. కొందరికి పాలిచ్చేటప్పుడు బిడ్డను సరైన పద్ధతిలో పట్టుకోకపోవడం వల్ల, మరీ లాగినట్లయి చనుమొనలు చిట్లినట్లు అవుతాయి. తొలిసారి తల్లి అయిన వారిలో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. దానికోసం తాత్కాలికంగా నిపుల్ షీల్డ్ వాడొచ్చు. అనుభవజ్ఞులైన నర్సులు బ్రెస్ట్ ఫీడింగ్ పొజిషన్స్ నేర్పుతారు. తద్వారా తల్లీబిడ్డలిద్దరికీ కూడా సులువుగా ఉంటుంది. బిడ్డ తక్కువ శ్రమతో తృప్తిగా పాలు తాగితే కనీసం రెండు గంటలు నిద్రపోతాడు. నెలలు నిండే కొద్దీ పాలిచ్చే నిడివి కొంచెం పెంచుకుంటూ పోవచ్చు. సిజేరియన్ అయింది కాబట్టి తల్లికి రెస్ట్ కావాలి అని రాత్రిళ్లు పోతపాలు పట్టే వారున్నారు. రాత్రిళ్లు పాలు ఇవ్వడం వల్ల తల్లి మెదడు నుంచి ప్రొలాక్టిన్ హార్మోన్ ఎక్కువ స్రవిస్తుంది. ఇది పాల ఉత్పత్తికి కావల్సిన అతి ముఖ్యమైన హార్మోను. ఎంత రాత్రయినా తల్లి పాలివ్వడం బిడ్డకు క్షేమం. బిడ్డ బరువు మరీ తక్కువగా ఉన్నా, అనారోగ్యంగా ఉన్నా తల్లి పాలు పిండి ఇవ్వడం ఎంతో అవసరం. తన పాలే బిడ్డకు అన్నింటికంటే ముఖ్యమైన మందు అని తల్లి సైతం భావించాలి. తల్లి పాలు సులభంగా పిండటానికి ఇప్పుడు చాలా ఆధునాతన బ్రెస్ట్ పంప్స్ లభిస్తున్నాయి. నిస్సంకోచంగా వాటిని వాడవచ్చు. మెటర్నటీ లీవ్ తక్కువగా ఉండే ఉద్యోగస్తులు సైతం వీటిని ఉపయోగించవచ్చు. అనారోగ్యంగా ఉన్న బిడ్డకు ఆస్పత్రిలో అయితే ట్యూబ్ ద్వారా పాలు పడతారు. పిండిన పాలు గది ఉష్ణోగ్రతలో 6 గంటలు, సాధారణ ఫ్రిడ్జిలో ఒకరోజు పాటు నిల్వ ఉంచుకోవచ్చు. ఆరోగ్యంగా ఉన్న బిడ్డకు పిండి ఉంచిన పాలు ఉగ్గు గిన్నెలో పట్టొచ్చు. సాధారణ జలుబు నుంచి హెచ్. ఐ. వి. ఇన్ఫెక్షన్ వరకూ ఎటువంటి జబ్బులు ఉన్నా బిడ్డకు పాలివ్వడం ఆపనవసరం లేదు. కరోనా సోకినా కూడా తగు జాగ్రత్తలు తీసుకుని తల్లి పాలివ్వచ్చు. రొమ్ములో చీము గడ్డకడితే తాత్కాలికంగా ఆవైపు పాలివ్వడం ఆపాలి. కేవలం కొన్ని రకాల కేన్సర్ మందుల వాడకంలో పాలు ఇవ్వకూడదు




**పాలు పడకపోవడం ..** అసలు పాలు రాకపోవడం. ఇది చాలా అరుదు. దీనికి కారణాలు తల్లికి ఉండే వివిధ అనారోగ్యాలే. తీవ్ర రక్తహీనత, కాన్పు సమయంలో అతిగా రక్తస్రావం, అధిక రక్తపోటు, ఏదైనా మానసిక అనారోగ్యం లాంటివి ఉంటే పాలు రాకపోవచ్చు. ఇందులో కొన్నింటికి సరైన చికిత్స ద్వారా కొంతయినా పరిష్కారం దొరుకుతుంది. లేని పక్షంలో చంటి బిడ్డల కోసం రూపొందించిన మంచి బ్రాండ్ ఫార్ములా మిల్క్ (డబ్బా పాలు) ఎంచుకోండి. ఎందుకంటే, పలు పరిశోధనల తర్వాత హ్యూమన్ బేబీ కోసం ప్రత్యేకంగా రూపొందించినవి ఇవి.వీటిల్లో సగటు పసిబిడ్డకు ఏ పోషకాలు ఎంత పాళ్ళలో ఉండాలో అలా ఉంటాయి. ఏ ఊరెళ్లినా, కూడా తీసుకెళ్లే వెసులుబాటు ఉంటుంది. కానీ రోగనిరోధక శక్తినివ్వడంలో ఇవి తల్లిపాల కెన్నడూ సాటి రావు. వీటికైనా ఉగ్గు గిన్నె మాత్రమే వాడాలి. చాలా ఖర్చు, చాలా సమయం వెచ్చించాలి కూడా.

**బాలింతలు ఏం తినాలి? ఏం తినకూడదు?**

పాలిచ్చే తల్లులు అతి ముఖ్యంగా రోజుకు 4-5 లీటర్ల నీరు తీసుకోవాలి. అర లీటరు వరకు మంచి పాలు కూడా. నెయ్యి, పప్పు, గుడ్డు, మాంసం, చేప పుష్టిగా తినొచ్చు. ఏదైనా సరే తాజాగా, వేడిగా, ఇంట్లోనే తయారుచేసినదై తేలికగా జీర్ణమయ్యేలా ఉండాలి. పచ్చి వెల్లుల్లి రెబ్బలు, పాలు, బొప్పాయి పండు, మాంసం పాల ఉత్పత్తికి ఎంతో మంచిది. పప్పు తినకపోవడం, తక్కువ నీరు తీసుకోవడం, పాలు తాగకపోవడం వల్ల జరిగే అనర్థమే ఎక్కువ. కడుపులో మంట, మలబద్ధకం వస్తాయి. బిడ్డకు కడుపులో నులినొప్పి కలుగుతుంది. ప్రసూతి గాయాలు సైతం త్వరగా మానవు. అందుకే చంటి బిడ్డలకు తల్లి పాలే ముద్దు. ఈ విషయంలో ఎటువంటి అపోహలకూ తావు లేదు. మొదటి ఆరు నెలలు కేవలం తల్లి పాలు చాలు. ఆ తర్వాత పై ఆహారం (కాంప్లిమెంటరీ డైట్) ఇస్తూ రెండేళ్ల వరకూ పాలు కొనసాగించవచ్చు. తల్లి పాలు తాగే పిల్లల్లో అధిక బరువు, స్థూల కాయం కూడా ఉండవు. మెదడు పనితీరు కూడా చురుకుగా ఉంటుంది. బాల్యంలో వచ్చే ఇన్ఫెక్షన్లే కాదు, భవిష్యత్తులో బి.పి, షుగర్లు కూడా దూరంగా ఉంటాయి. అపోహలతో, అరకొర జ్ఞానంతో తల్లి పాల విషయంలో తొందరపడి ప్రత్యామ్నయాలు వెతక్కండి. తల్లీబిడ్డల మధ్య అడ్డుగోడలు కాకండి. సరైన సమయంలో నిపుణుల సలహా తీసుకోండి. పట్టణాల్లో అయితే ఇప్పుడు లాక్టేషన్ కౌన్సిలర్స్ కూడా అందుబాటులో ఉన్నారు. తల్లులు కూడా సందేహ నివృత్తి కోసం సంకోచించకండి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ), యునిసెఫ్ సంయుక్తంగా ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తాయి. కాబోయే తల్లుల్లో, సమాజంలో తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్గించడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం.



డాక్టర్ విజ్ఞత నూతలపాటి..

## త్రిపుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు రూరల్ ఎస్సై హెచ్చరిక



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** విద్యార్థులు త్రిపుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని రూరల్ ఎస్సై వెంకట్ హెచ్చరించారు. గురువారం ఆయన మంగళగిరి మండలం ఆత్మకూరు విజే డిగ్రీ కాలేజ్ వద్ద విద్యార్థులకు, వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా రూరల్ పోలీసులు. చర్యలు చేపట్టారు. ద్విచక్ర వాహనాలపై త్రిపుల్ రైడింగ్ , డ్రంక్ అండ్ డ్రైవ్,మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కూళ్లు, కాలేజీలు విడిచి పెట్టిన సమయంలో ఆకతాయి చర్యలు ఈవ్ టీజిం గ్ వంటి ఘటనలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని మంగళగిరి రూరల్ పోలీసులు హెచ్చరించారు.

## ఎర్రబాలెం గ్రామ చెరువులో మహిళ మృతదేహం

**మంగళగిరి మేజర్ న్యూస్** మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలో గల చెరువు నందు సుమారు 55 సంవత్సరాల వయసు గల ఒక మహిళ మృతదేహంను రూరల్ పోలీసులు గుర్తించారు. .సదరు మహిళ తన పాదరక్షలను చెరువు గట్టున విడిచి ఉన్నట్టు గుర్తించారు. మహిళ ఆచూకీ కొరకు ఎర్రబాలెం మరియు చుట్టుపక్కల గ్రామాల్లో విచారిస్తున్నామని, మహిళ ఆచూకీ తెలిపిన వారు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని త్వరలో ఎస్సై వెంకట్ తెలి పారు. కాగా మహిళ ఆత్మహత్య చేసుకుని ఉంటుందని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. అయితే పూర్తి దర్యా ప్తు చేస్తేనే కానీ అసలు నిజం బయటకు వస్తుందని అంటున్నారు.

## వర్గీకరణ... ధర్మ విజయం

**మంద కృష్ణుడి వ్యూహం... 30 ఏళ్ల కల సాకారం.**

**పల్లెల్లో మిన్నంటుతున్న హర్షాతిరేకాలు.**

**అన్ని వర్గాల సమిష్టి విజయమిది.: ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నేతలు.**



**సత్తెనపల్లి రూరల్, మెజర్ న్యూస్ :** మందకృష్ణుడి వ్యూహం ఫలించింది 30 ఏళ్ల కల సహకారం అయింది. మాదిగల, ఉపకులాల మూడు దశాబ్దాల పోరాటానికి తెరపడింది. చివరకు సుప్రీంకోర్టు తీర్పుతో సంబరాలు అంబరాన్నంటాయి.. 1972 నుంచి మొదలుకుని మారిన ప్రతీ ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని మందకృష్ణ మాదిగ.. అర్థమయ్యేలా వివరించారు. దీనికోసం తాజాగా ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతు తెలిపారు. చివరకు మందకృష్ణ పోరాటానికి ప్రధాని కరిగిపోయారు. మాదిగలకు సపోర్ట్ చేస్తున్నట్లు మోడీ ప్రకటించారు. గతేడాది హైదరాబాద్ లో నిర్వహించిన 'మాదిగ విశ్వరూప మహాసభ' సభకు ప్రధాని హాజరై వారికి మద్దతు తెలియజేశారు. చివరకు కోర్టు తీర్పు వర్గీకరణను సమర్థించింది. మందకృష్ణ మాదిగ విజయం సాధించడంతో సంబరాలు జరుపుకుంటున్నారు. .

**1994లో ప్రారంభమైన ఉద్యమం..** అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పట్లో చాలా ఉద్యమాలు పుట్టుకొచ్చాయి. అందులో ఒక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార ఉద్యమాల్లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్ ఆర్ పి ఎస్ ) ప్రధానమైనది. మంద కృష్ణ మాదిగ దీనిని స్థాపించారు. ఈ ఉద్యమాన్ని ఆయన 1994లో ఈదుమూడిలో మొదలు పెట్టి మాదిగల హక్కుల కోసం పోరాటానికి నాంది పలికారు. పాదయాత్ర చేస్తూ.. విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాల్లో మాదిగలకు దక్కాల్సిన వాటా దక్కాల్సిందేనంటూ మాదిగలను చైతన్య పరిచారు. ఈ నేపథ్యంలోనే ఎస్సీ కులాలను ఏ బి సి డి గ్రూపులుగా విభజించి ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం 15 శాతం ఉన్న రిజర్వేషన్ కోటాను పెంచాలనే డిమాండ్ చేశారు. బీసీల్లో ఉన్న ఏబీసీడీ వర్గీకరణ మాదిరిగానే ఎస్సీ కులాలను కూడా గ్రూపులుగా వర్గీకరించి అన్ని రకాలుగా నష్టపోతున్న మాదిగలకు న్యాయం చేయాలని మంద కృష్ణ మాదిగా కోరారు. ఆయన ఈ ఒక్క ఉద్యమంతోనే సరిపెట్టలేదు. 1972 నుంచి మొదలుకుని మారిన ప్రతీ ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి మాదిగ

## గుంటూరు నగరంలో పోలీసుల స్పెషల్ డ్రైవ్

- పర్యవేక్షించిన ఎస్పీ
- 194 వాహనాలు సీజ్



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా వెస్ట్, ఈస్ట్ సబ్ డివిజన్ పరిధిలో స్నేక్ డ్రైవ్ , చైన్ స్నాచింగ్ , ఈవ్ టీజింగ్, లను అరికట్టుటకు ప్రత్యేక పోలీస్ బృందాలతో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గురువారం సాయంత్రం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లో మీ పిల్లలకు ఏలాంటి వాహనములు ఇవ్వద్దని లైసెన్స్ లేకుండా వాహనములు నడిపితే చట్టపరంగా తీసుకోనే చర్యలకు గురవుతారని, మైనర్లుగా ఉన్న మీ పిల్లలకు ఎట్టి పరిస్థితిలో వాహనాలు ఇవ్వరాదని తెలియజేశారు

1) ఈస్ట్ సబ్ డివిజన్..... లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధి హిందూ కాలేజ్ మున్సిపల్ టిబి సెంటర్ నందు ఈస్ట్ అడిషనల్ ఎస్పీ నచికేత సెల్కె ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 27 వాహనములను సీజ్ చేయటం జరిగినది.

2) కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధి ఉమెన్స్ కాలేజ్ నాట్ సెంటర్ నందు జిల్లా అడిషనల్ క్రైమ్ ఎస్పీ శ్రీనివాస రావు మరియు ఏఆర్ ఆగ్రో ఎస్పీ హనుమంతు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 35 వాహనములను సీజ్ చేయటం జరిగినది.

3) ఓల్డ్ గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సిమ్స్ కాలేజ్ ముందు మంగళగిరి రోడ్డు నందు ఎస్బీ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 53 మోటర్ సైకిల్ ఒక ట్రాక్టర్ ఒక ట్రక్ ఆటో సీజ్ చేయటం జరిగినది.

**వెస్ట్ సబ్ డివిజన్ పరిధిలో...** 1) అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో బ్రాడీపేట 4/1 నందు దిశ పోలీస్ స్టేషన్ డిఎస్పి సుబ్బారావు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 34 వాహనం లను సీజ్ చేయటం జరిగినది . 2) నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి ఏటి అగ్రహారం ఎస్ కే బి హై స్కూల్ నందు ఎస్సీ ఎస్టీ డిఎస్పీ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 11 మోటార్ సైకిల్ లను సీజ్ చేయటం జరిగినది.